# దుర్గాబాయి  దేశ్ ముఖ్ , పి.ఓబుల్ రెడ్డి పాఠశాలలో జరిగిన

# తెలంగాణా ఆవిర్భావ దినోత్సవేడుక

## ఘనచరిత్ర కలిగిన రాష్ట్రం  -   మన తెలంగాణ

వలస పాలకుల వివక్షపై, తమ ప్రాంత విముక్తి కోసం, స్వపరిపాలన కోసం, సహజ వనరుల రక్షణ కోసం, రాష్ట్రాభివృద్ధి ఫలాలను అనుభవించటం కోసం, తమదైన భాషా సంస్కృతులను కాపాడుకోవటం కోసం  తెలంగాణా ప్రజలమైన మనం చేసిన ఎన్నో ఉద్యమాల ఫలితంగా చివరికి 2014, జూన్ 2 వ తేదీన తెలంగాణ దేశంలో 29 వ రాష్ట్రంగా అవతరించింది. ఈ ప్రయత్నంలో ఎంతోమంది వీరులు, విద్యార్థులు తమ ప్రాణాలను సైతం అర్పించారు.











ప్రస్తుతం మన తెలంగాణా రాష్ట్రం 31 జిల్లాలతో అలరారుతున్నది. గత చరిత్ర పరికిస్తే, తెలుగులో తొలి రామాయణ కర్త గోనబుద్ధారెడ్డి, సహజకవి బమ్మెర పోతన, వీరనారి రుద్రమదేవి, ప్రధానమంత్రిగా పనిచేసిన పి.వి. నరసింహారావు, ఉద్యమకారులైన కొమరం భీం, కాళోజీ ,నారాయణ రెడ్డి వంటి ప్రముఖులు తెలంగాణకు చెందినవారే. కాకతీయుల కాలంలో వెలుగొందిన భూభాగమిది. రామాయణ, మహాభారత కాలానికి చెందిన చారిత్రక ఆనవాళ్ళు ఉన్న ప్రదేశమిది. ఇంతటి ఘనచరిత్ర కలిగిన రాష్ట్రములో ఉండటం మనకెంతో గర్వకారణం. ఎన్నో సంస్కృతులకు, కళలకు కాణాచి మన తెలంగాణ. మన సాంప్రదాయములో భాగముగా జరుపుకొనే బోనాలు, బతుకమ్మ పండుగలు ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ఇన్నివ్యయప్రయాసలకు ఓర్చి సాధించుకున్న తెలంగాణాను బంగారు తెలంగాణాగా,ప్రపంచస్థాయిలో ప్రముఖ స్థానాన్ని సంపాదించే దిశగా మన ముఖ్యమంత్రి అయిన శ్రీ కె.చంద్రశేఖర రావుగారు ,పాలకులు,ప్రజలు నిరంతరము భాగస్వాములు కావాలి .

